
# అర్ధంగాని సంగతి

— చంద్రశేఖర్



యూనివర్శిటీ ఆడిటోరియను, ఈలలతో, చప్పట్లతో సందడిగా వుంది. బయట ఒంటరిగ నిలబడి సిగరెట్ కాల్చుకుంటున్నాను మా చెల్లెలు 'హాస్టల్ డే'కి రమ్మంటే వచ్చాను. 'టీ' తరువాత నన్ను వెళ్లి లోపల కూర్చోమని, తనేమో తన స్నేహితుల మధ్య కూర్చుంది. ప్రోగ్రాములు బోరు కొడుతున్నాయి. వాళ్లంతా యెలా ఆనందిస్తున్నారో అర్థం కావడంలేదు.

'హలో' ఎవరో అన్నారు.

తిరిగి చూస్తే అపరిచితుడెవడో వున్నాడు:

'మీరు రచయితల్లా అగుపిస్తున్నారు. ఏవైనా, ఎందులోనైనా పడ్డాయా ?'

చిరాకేసింది. ప్రోగ్రాముల బాధ తప్పించుకుందామని బయట పడితే, యీ బోరు గాడెవడో దాపురించాడని పించింది.

'తిరిగివచ్చే కథల బాపతు వాడనే లెండి యింకా.' నా గొంతులో వ్యంగ్యం నామీదో, అతని మీదో నాకు తెలియలేదు

'లోపల ప్రోగ్రాములు బోరుగా వున్నాయా ?' అడిగాడు.

'వదిలేట్టు లేదు' అనుకుని 'ఉహూ' అన్నట్లు తలూపాను.

'ఏం బావుంటాయి వీళ్లకొక 'అభిరుచి' వుంటేగా అలా రండి. కూర్చుని మాట్లాడుదాం. ఈ యూనివర్శిటీ పరిసరాల్లోనే, కొద్ది సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలను చెబుతాను. కథగా వ్రాసుకోండి' తిరిగిరాదు... పడి తీరుతుంది'... సంశయంలో పడ్డాను... క్రొత్త ప్రదేశం ... మనుష్యులు క్రొత్త... పోతే నిజంగా మంచి 'కథ' దొరుకుతుందేమోనన్న ఆశ...చివరకు ధైర్యం తెచ్చుకొని 'అతని' వెంట పడ్డాను.

'చంద్రుడు' లేని రాత్రి, ఆ స్థానం ఆక్రమించాలని అతిశయాలు పోతున్న ట్యూబులైట్లను దాటుకుని 'గార్డెన్స్'లోకి అడుగు పెట్టాము, ఎక్కడి నుండో ఆహ్లాదకరమైన సౌరభాలు వస్తున్నాయి...చిక్కటి చీకటి తెరల్లో దోబూచు లాడుతున్న 'మిణుగురులు' పైన వాటిలాగే మెరుస్తున్న నక్షత్రాలు...అప్పుడప్పుడు ఆడిటోరియంలో శబ్దాలు...

కూర్చున్నాము యిద్దరం. నేను 'సిగరెట్' వెలిగించాను. నాకేమో బెరుగ్గానె వుంది కొద్దిసేపటికి చెప్పడం మొదలెట్టాడు అతను.

రాజు, సుబ్రమణ్యం, రెడ్డి మంచి స్నేహితులు స్నేహానికి నిర్వచనమిస్తూ వాళ్లని నిదర్శనంగా చెప్పవచ్చు. వాళ్ల గురించి మనసు తెలుసుకోవాలంటే మనకు మూడు ఆధారాలు. ఒకటి 'రాజు' తనకు తెలిసిన వాళ్లందరకూ యిప్పటికీ చెప్పుకుంటున్నది. రెండు 'సుబ్రమణ్యం' రాజుకు వ్రాసుకున్న వుత్తరాలు. మూడు 'రెడ్డి' డైరీలు...—

రాజు 'సుబ్రమణ్యం'గూర్చి చెప్పుకునేదీ.

'సుబ్రమణ్యం' మీ కిప్పుడు బాగ తెలిసిపోయాడనుకోండి అయినా రోజూ వాడిని తలచుకోకుంటే నాకేం తోచదు ... సుబ్రమణ్యం... 'సచ్ ఎ గ్రేట్ హార్ట్...' వాడి స్నేహం నాకు లభించడం నా జీవితంలో నేను చేసుకున్న కొన్ని అదృష్టాలలో ఒకటి...సుబ్రమణ్యం పరిచయం చాల తమాషాగా జరిగింది...

పదకొండు సంవత్సరాల క్రితం... మేము 'బి. ఏ' మొదటి సంవత్సరం వుద్ధరిస్తున్న రోజులు... నేను, రెడ్డి రూము మేట్స్ ...

ఆ రోజుకూడ, రోజూ సాయంత్రాలు వెనక్కు వెళ్ళే, మాకిష్టమైన స్థలం... యూనివర్శిటీ హాస్టల్స్‌కు కొద్ది దూరం... చిన్న చిట్టడవి లాటిది... అందులో ఓ చిన్న 'కోనేరు'... కోనేరు గట్టుపైన నేను, రెడ్డి కూర్చున్నాం. రెడ్డి నీళ్లలోకి రాళ్లు విసురుతూ దగ్గరి కొండల మసక ప్రతిబింబాలను విరగగొడుతున్నాడు. జనవరినెల... దిగాలు పడుతున్న అసుర సంధ్య... చలివేస్తోంది... '

రెడ్డికి 'మార్క్సిజమ్'లోని లోతులు చెప్పి ఒప్పించేందుకు వ్యర్థ ప్రయత్నాలు చేస్తున్నాను... కాని ఇద్దరి చూపులు దూరంగా మావైపే వస్తున్న శాల్తీపైన వున్నాయి మనిషి సరిగ్గా కనిపించడంలేదు. ఎవడో తనను దియుడు మా ప్రశాంతతను దోచుకుందుకు వస్తున్నాడనుకున్నాము.

అప్పటి నా సోషలిస్టు స్టాండర్డ్స్‌తో అనాగరికమైన దుస్తులలో, యింకా అనాగరికుడొకడు వచ్చి మాదగ్గరలో నిలబడ్డాడు...

'ఏం... ఏం కావాలి' అన్నట్లు కళ్ళు ఎగరేశాను నేను.

సార్... నా పేరు 'సుబ్రమణ్యం'. నేను యిక్కడ దగ్గర్లోని పల్లెటూర్లో 'ఎలిమెంటరి స్కూల్' టీచరుని ......

కట్‌చేస్తూ మొరటు గొంతుకతో

(36వ పేజీ చూడండి)

## ధర్మపథం

### చతురార్య సత్యములు

మానవులలో కామ క్రోధాదులైన అరిషడ్వర్గము, స్వార్థం, ద్వేషం, అహంకారం మున్నగు దుర్గుణాలు ఉండడం సహజం. అవి ఆయా సందర్భాలలో పెంపొందుతూ కూడా ఉంటాయి. అవి విజృంభించకుండా ఉండడానికి బౌద్ధ ధర్మంలో చతురార్య సత్యములు తగినవిగా చెప్పబడినది. చతురార్య సత్యాలంటే ఉత్తమములైన నాల్గు యదార్థ విషయాలని అర్థం. అవి– దుఃఖం, దుఃఖ కారణం, దుఃఖ నిరోధం, దుఃఖ నిరోధ మార్గం– అనేవి. వీటిని మొదట తెలుసుకొన్న తర్వాతనే మానవుడు సరియైన మార్గంలో ప్రవర్తించ గలుగుతాడు.

[1] ఈ ప్రపంచమంతా దుఃఖమయమైనది. ఏమంటే పుట్టిన ప్రాణి మరణించక తప్పదు. జీవించివున్న సమయంలో రోగాలు వస్తాయి. విధిగా ముసలితనంవచ్చి అవయవాలు బలహీనాలయి బాధను కలిగిస్తాయి. ఆహార విహారాదుల విషయంలోను శ్రమ, లోటు, తిరస్కృతి మొదలైనవి కలుగుతాయి. వీటి అన్నిటివల్ల యీ లోకం దుఃఖ భూయిష్ఠమని తెలుసుకోవడమే మొదటి సత్యం.

[2] దుఃఖం కలుగుతున్నది. సరే! ఆ దుఃఖం కలగడానికి కారణం ఏమిటి? కారణం లేకుండా కార్యం పుట్టదు కదా! శరీరం ఉండబట్టే ఆ దుఃఖం సంభవిస్తుంది. దానికి జన్మ కారణం. ఆజన్మకు తృష్ణ కారణం. ఆ తృష్ణవల్లనే మానవుడు ఎన్నో కర్మలు ఆచరిస్తాడు. కర్మలవల్లనే జన్మ కలుగుతున్నది. కనుక యీ దుఃఖాలన్నిటికీ అజ్ఞానమే కారణమని గ్రహించడం రెండవ సత్యం.

[3] ఈ దుఃఖాలు కలుగకుండా ఉండేటట్లు చేసుకోవడం సాధ్యమా? అంటే సాధ్యమే అని, ఈ శరీరం ఉన్నప్పుడే– ఈ జన్మలోనే దుఃఖ నిరోధం సాధ్యపడగలదని తెలుసుకొనుటయే దుఃఖ నిరోధమనే మూడవ సత్యం.

[4] దుఃఖ నివారణ సాధ్యమైనప్పుడు ఆ నివారణమార్గ మేమిటి? అని యోచించి అష్టాంగ మార్గమే ఆ మార్గమని తెలుసుకోవడం నాల్గవ సత్యం. సమ్యగ్ దృష్టి మొదలైనవి అష్టాంగాలు. పయి చతురార్య సత్యాలను సమ్యగ్ దృష్టివల్ల తెలుసుకొనవచ్చును. ఈ నాలుగు సత్యములను ఎరిగినవాడు చెడ్డ కార్యాలను చెయ్యకుండా సత్కార్యాలకే ప్రయత్నం చేస్తాడు. అష్టాంగ సాధనవల నిర్వాణాన్ని పొంద గలడు.

–బులుసు వేంకటరమణయ్య

### అర్థంగాని సంగతి

(18వ పేజీ తరువాయి)

అన్నాడు రెడ్డి. 'అయితే ఏమంటావ్... చందాలేమన్నా కావాలా?'......

అతను బిత్తరపోయాడు. నోట మాట రావడం లేదు. 'హర్ట్' అయినట్లు కనుపించాడు.

'ఏంపనో చెప్పక అలా కళ్లప్పగిస్తారేమండి?' రెడ్డి గదమాయించాడు.

'అబ్బే ...ఏం...ఏ... లేదండి... వస్తానండి... వుంటానండి... క్షమించండి. మిమ్మల్ని 'డిస్టర్బ్' చేసాను అతని మాటల్లో సిన్సెరిటీ నన్ను కదల్చివేసింది...

వెళ్ళిపోతున్న అతనిని కేకేసి పిల్చాను. వచ్చాడు అతని ముఖమంతా అంతటి చలిలోను చమటలు. మాకు నవ్వు వచ్చింది. కూర్చోమన్నాము. మమ్మల్ని పరిచయం చేసుకున్నాము.

'మావల్ల మీకు ఏం సహాయం కావాలి చెప్పండీ. తప్పక చేస్తాము.' అన్నాను నేను

'సాధ్యపడినంతలో' సవరించాడు రెడ్డి

'నేను ప్రైవేట్‌గా బి.ఏ.కు కట్టాను సార్. మీ 'టెక్ట్స్‌బుక్స్' నోట్సులు యిచ్చి, గైడ్‌లైన్స్ యిస్తే మీ పేరు చెప్పుకుని పాసవుతాను.' వినయంగా అంటున్న అతనిని చూస్తే మాకు జాలివేసింది

'మీ జీతం యేం చేస్తారు' ? రెడ్డి అడిగాడు

మా 'మామయ్యకు యిచ్చేస్తానండి.' చిన్న పిల్లాడిలా సమాధానమిచ్చాడు.

'ఎన్ని సంవత్సరాలుగా వుద్యోగం చేస్తున్నారు!'

'మూడు సంవత్సరాలుగా చేస్తున్నానండి'

'అవునూ, మీ వూరునుండి యిక్కడకు యెలా వస్తారు?'

'నడిచేవస్తానుసార్.'

'ఎంతదూరం వుంటుందండి మీ వూరు యిక్కడకు?'

'దగ్గరేనండి. నాలుగుమైళ్ళు.'

ఒళ్లు జలదరించింది నాకు. చదువుపట్ల అతనికున్న 'జీల్'కు.

నేనన్నాను. 'స్టడీస్‌పట్ల మీ యింటరెస్ట్ చూస్తే ముచ్చటేస్తుంది, ఈఫూల్ చూడండి. 'టైమ్ కిల్లింగ్'కు చదువుతున్నాట్ట.'

'అవునూ, మా గురించి మీకెలా తెలుసు?' రెడ్డి అడిగాడు.

'వారానికి రెండుమార్లయినా వస్తాను సార్ లైబ్రరీకి. పుస్తకాలన్నీ చదువుతున్నానే గానీ 'ఎగ్జామ్స్' స్కోపు తెలియడంలేదు 'లైబ్రరి' లో వున్నప్పుడలా, 'విండో' లోంచి సూర్యాస్తమయం చూడటం అలవాటైపోయింది చూచినప్పుడల్లా మీరు కనిపించే వారు. మీరు నన్ను చూచి వుండరు. మీరు లైబ్రరీకి ఆదివారాలు వస్తారు మిమ్మల్ని, మీరు 'రెఫర్' చేసే పుస్తకాలు గమనించే వాడిని. మీతో 'స్నేహం' చేయాలన్న బలీయమైన కోరిక యీరోజు యిక్కడికి వచ్చేట్లు చేసింది.

రెడ్డి పొంగిపోయాడు. 'మీకేమి కావాలో అడగండి తప్పక యిస్తాము. మీరు వస్తూంటే మేమూ చదువుతామేమో. మాకూ చదువు వస్తుందేమో. మన స్నేహాన్ని 'టీ'తో సెలబ్రేట్ చేసుకుందాం. పదండి క్యాంటీనుకు, అంటూ లేచాడు.

అలా ప్రారంభమైంది మా స్నేహం. 'సుబ్రమణ్యం' తఱచూ మా రూముకు వచ్చేవాడు. త్వరలోనే మాకర్థం అయింది 'సుబ్రమణ్యం' నిండుకుండ సామెత లాటివాడని. చూచేందుకు 'వెంగళప్ప'లా వుంటాడనుకున్న మేము అతని 'నాలెడ్జి' చూసి బిత్తరపోయాము. చదువుపట్ల అతనికున్న శ్రద్ధ, పట్టుదల మమ్మల్నీ పుస్తకాలు తెరిచేట్లు చేసింది. మాకు తెలియని విషయాలు, అర్థంకాని పాఠాలు అతని దగ్గర చెప్పించుకొనే వాళ్ళం. మొట్ట

మొదట్లో రాత్రి పన్నెండు గంటల వరకూ చదువుకుని అలాగే నడచి వెళ్ళేవాడు. మాకు కష్టం వేసేది. తరువాత ఎంతో ప్రాధేయపడ్డాక 'ఆదివారాలు' మా అతిథిగా వుండేవాడు. అతని పద్ధతులను మార్చాలని యెంతో ప్రయత్నించాము. అతను మారకపోగా మేమే చాల మటుకు మా అల వాట్లు మార్చుకున్నాం అతని కోసం. మా చేత ఎన్నో దురలవాట్లు మానిపించాడు. మా జీవిత దృక్పథాలలో ఎంతో మార్పు తెచ్చాడు. మా జీవితాల్లోకి అతని రాక ఓ పెద్ద 'విప్లవం' మాకే కాదు మా చుట్టు ప్రక్కల రూములలో వుండేవాళ్లకు, మా స్నేహితు లందరకూ సుబ్రమణ్యం 'హీరో వర్షిప్' అయిపోయాడు. బి. ఎ. లో తను 'ర్యాంకు' తెచ్చుకున్నాడు. నాకు 'ఫస్టు' క్లాసు వచ్చింది. పాసు కాడనుకున్న రెడ్డి సెకండు క్లాసు తెచ్చుకున్నాడు. వాడి నడిగితే సుబ్రమణ్యం చలువ అంటాడు. మా బలవంతం మీద 'స్టడీ లీవు' పెట్టి ఎం. ఏ లో చేరాడు. మేం ముగ్గురం రూమ్ మేట్సు 'స్కాలర్‌షిప్' వచ్చింది.

ఇంతచేస్తే సుబ్రమణ్యం పెద్ద ఆకర్ష ణీయమైన పెర్సనాలిటీ కాదు. సన్నగా పొడుగ్గా, నల్లగా వుండేవాడు. ముఖమంతా 'మెలాంకలీ లైన్స్.' కాని పెదిమలపైన చిరునవ్వు, వాయిస్‌లో ఆర్ద్రత, కన్విక్షన్ వాడినంత పవర్‌ఫుల్ పెర్సనాలిటి చేసాయని మా నమ్మకం. చిన్నతనంలోనే తండ్రి మరణించడం, తల్లి నిస్సహాయత, మేన మామ నిరుత్సాహ పఱచడం వాడిని స్కూల్ టీచరును చేసినా, పై చదువులకు పోవాలన్న తపన మా స్నేహానికి దారి తీసింది. వాడి మేనమామకు ఎంచేతనో వాడంటే పడదు. బహుశా తన పిల్లలకన్నా వాడు యెన్నోరెట్లు చురుకయిన వాడు కావడం. ఆర్థికంగా, మానసికంగా చివరకు చిన్నప్పుడు యెన్నో యిబ్బందులు పెట్టినా సుబ్రమణ్యం మామను యేమీ అనేవాడు కాదు. ఆ మనిషి తత్వమే అంత. ఎవరి గురించైనా చెడ్డగా మాట్లాడటం, ఆలోచ నలు చెయ్యడం నే నెరుగను. మనసంతా అమృతం నింపుకున్నవాడు మనసు మరీ సున్నితమైనవాడు. లౌక్యం తెలీని అమా యకుడు 'ఈ జాలిమ్ జమానా' లో యెలా బ్రతుకుతాడబ్బా యీ జీవి' అనిపించేది.

ఎం. ఏ. పరీక్షలయాక నాకు వీడ్కో లిచ్చేందుకు స్టేషన్‌కు వచ్చారు రెడ్డి, సుబ్రమణ్యం సుబ్రమణ్యం 'రీసెర్చి' చేస్తాడని మాకు తెలుసు. రెడ్డి 'హాలికు లైనసేమీ' పాడుకుంటా నన్నాడు.

'రాజా, నువ్వు 'రీసెర్చి' చేరు రెడ్డి వూరు యిక్కడేగా. మన దగ్గర్లో వుంటాడు. మన 'స్నేహానికి బ్రేక్ పడదు' బతిమాలాడు సుబ్రమణ్యం. వాడి గొంతు కలో బెంగ, ఆర్ద్రత నాకు యేడుపు వచ్చేసింది.

'నువ్వుట్టి సెంటిమెంటల్ ఫూలువురా. రెడ్డి నీకు దరిదాపుల్లోనే వున్నాడు. ఉత్త రాలు గట్టా వ్రాసుకుంటాము కదా. నువ్వు పిలిచినప్పుడల్లా పలుకుతాలే' అన్నాను నవ్వటానికి ప్రయత్నిస్తూ... 'ట్రైన్ కదులుతూంటే వాడి కళ్లల్లో నీరు బుగ్గల మీంచి జారడం' నా కింకా నిన్న, మొన్న జరిగినట్లుంది, వెనక్కు చూసుకుంటే ఆఱు సంవత్సరాలు జరిగిపోయాయి.

అప్పట్లో 'రీసెర్చి' చేసినా యెంత బావుండేదో!!

సుబ్రమణ్యం, రాజుకు వ్రాసుకున్న వుత్తరాలలో మనకు కావలసినవి.

డియర్ రాజా.

నీ వుత్తరం అందింది. నీ అనుభవాలు ఇంటరెస్టింగ్. 'మార్స్ అండ్ ఏంజిల్స్' పైన నీవు పంపిన కొత్త పుస్తకం తప్పక చదువుతాను. థాంక్స్' నా అభిప్రాయం అడిగినందుకు.

'రీసెర్చి' వర్కు నిరాటంకంగా సాగు తోంది. నీకు చెప్పానుగా 'ప్రాజెక్టు సెల—క్షన్' నాదే. నా బ్రెయినులో చాలాకాలంగా తొలుస్తున్న 'స్పార్క్స్' ప్రొఫెసర్‌గారికి అప్పట్లో యిష్టంలేకున్నా, యిప్పుడు ఫేవర్‌బుల్‌గానే వున్నారు

నీవు, రెడ్డిలేని యీ యూనివర్సిటీ పరిసరాలు చిన్నప్పుడు 'అమ్మ' బలవంతంగా త్రాగించిన 'కషాయంలా' చేదుగా వున్నాయి. మాయక మిగిలితరుముకువస్తున్న జ్ఞాపకాలు నెమరేసుకుంటూ గడిపేస్తున్నాను. 'రెడ్డి' నెలకు రెండు ఆదివారాలు యిక్కడే వుంటాడు. అదొక్కటే వోదార్పు! నీవు 'వుత్తిత్తి' వుత్తరాలేకాని మనిషి పత్తా లేకుండా పోయావు. 'కాన్వొకేషన్'కు వస్తా వసుకున్నాం. రాలేదు. మమ్మల్ని డిజపా—యింట్ చేసావు రెడ్డి నీ మీద అలిగాడు. ఈ నాలుగైదు వుత్తరాల్లో నీవు పంపిన 'ఎక్స్‌ప్లనేషన్' వాడికి నచ్చలేదు. వాడు కమ్యూనిస్ట్. మనల్ని మఱచిపోయి వుంటాడు. ఈ వుత్తరాలన్నీ 'కంటితుడుపు' అని నీమీద విస్ఫోరం వేశాడు. నేను మందలించాలే...

నీకు గుర్తుందా. మీరు ఫైనల్ బి.ఏ.లో వున్నప్పుడు, మా 'అమ్మ'కు సీరియస్ అయ్యింది. ఇక్కడే వున్నాను 'అమ్మ'ను హాస్పిటల్‌లో చేర్పించి. నాతోపాటు మీరూ అహర్నిశలూ సేవ చేసారు. అప్పుడు మందులూ వాటికయిన ఖర్చులో యింత వఱకూ ఒక్క పైసా తిరిగి యివ్వలేదు మీకు. అయినా మన సేవలు 'అమ్మను' నాకు దక్కనీలేదు. నేను ఒకందుకు అదృష్ట వంతుడనే. మీలాంటి స్నేహితులు దొరికారు. 'అమ్మ' దురదృష్టవంతురాలు... సుఖ మంటే ఎఱుగనిది. నా స్నేహం మీకు నా 'పేదరికాన్ని' 'బాధలు' పంచడమేకాని ఇంకేమీ




దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

74 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన
నారసింహలేహ్యం
రిజిస్టర్డు ట్రేడ్ మార్కు
అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల) బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కలిగించు వాజీకరము.
1 డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.
పి. శి. ఏ. అండ్ కో.,
పెందేపి 523273 [ప్రకాశం జిల్లా]
క్యాటలాగు ఉచితము కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.




ఆంధ్రప్రదేశ్‌లో ఏజన్సీలు ఇవ్వబడుచున్నవి

VIJAYA : MPM

యివ్వలేదు... ఆ మాటంటే నీకు కోపం వస్తుంది... సారీ కాస్త 'నాస్టాల్జియా' ఫీలయ్యా అంతే...

మన గమ్యాలువేత్తే అప్పుడే సంవత్సరం అయింది. ఈ సంవత్సరాన్ని వెనక్కు తిప్పి మనం మన 'బాగ బ్రతికిన రోజుల్ని' తెచ్చు కోగలిగితే యెంత బావుంటుంది!... మొన్న యీపాట విన్నాను. 'లతా స్వీట్'కు హాంటింగ్ షంషాద్ 'కాంబినేషన్' బచ్‌పన్ కె దిన్ బులా నదేనా' ఆ పాటకు 'తెలుగు సేత' యెందుకో నీకు పంపించాలని పంపిస్తున్నాను...' చిన్నతనం రోజులు మరువ వద్దు... మనుగడను 'యిప్పుడు నవ్వడం, రేపు యేడవటం' చెయ్యవద్దు... బ్రతుకు బాట సుదూరము... కలసి మనం హాయిగా నడిచేద్దాం... నవ్వుల పువ్వులు పంచేద్దాం... అందమె ఆనందము పాడేద్దాం... మరో ప్రపంచంలో, అపురూపమైన మహలులో ఆప్యాయత ప్రమిదను వెలిగిద్దాం... వెలిగించిన వెలుగును మన మనసులలో పదిలంగా దాచుకుంటాము ... పరుగెడుతున్న ఋతువులతో, తరిగిపోతున్న జీవితంలో పాతబడి మరుగున బడుతున్న వెచ్చటి 'స్పందనలు' కన్నీటి చారలు ... అయినా మన జ్ఞాపకాలకు కాలం పొరలు కప్పి చెరపకు... ఎంచేతంటే... కనురెప్పల మీది చెదరిన అందమైన జీవిత స్వప్నాలు ... ఒకనాడు మన ముంగిట నిజాలై నిలుస్తాయి కనుక...''

పి. యస్. రెడ్డి అంటాడుగాని తనకు వుత్తరాలు వ్రాసేటందుకు ఓపిక, అలవాటు లేదని, యిప్పుడు మన 'దూరాలకు' వంతెనలు, మన 'దగ్గర తనం' కాల ప్రవాహం పాలు కాకుండా వుండేందుకు సాధనాలు యీ వుత్తరాలేగా. స్నేహాలకు 'గుడ్‌బై' చెప్పలా అని మథనపడే వాళ్ళు, వుసూరు మంటున్న ప్రేమ జంటలు 'థాంక్స్' చెప్ప వలసినది 'ఉత్తరాన్ని' కనుగొన్నవాడికి ... కదూ...

ఉంటాను;
సుబ్రమణ్యం...

డియర్ రాజు,

ఈ రోజు 'చక్కగా నవ్వే ఒక అమ్మాయితో' పరిచయం అయింది, నీకా మధ్య వ్రాసాగా నేనీమధ్య 'పెయింటింగ్స్' వేస్తున్నానని. నిన్న నాకు లోకల్ కాలేజీ యేట్

## అర్ధ-గాని సంగతి

పెయింటింగ్' పోటీలో మొదటి బహుమతి వచ్చింది. ఎందుకిచ్చారో నన్నడక్కు.

సాయంత్రం 'గార్డెన్స్‌లో' మన 'సెకండ్ ఫేవరేట్ 'స్థలం' పారిజాతాల దగ్గర కూర్చుని నేను, రెడ్డి ఈ కబుర్లు చెప్పు కుంటున్నాము. రెడ్డి ఎరువులు, పెస్టిసైడ్స్, కలుపు మొక్కలు, యిత్యాదులపై వుపన్యాస మిస్తున్నాడు

ఇంతలో 'క్షమించండి' అంటూ ఓ అమ్మాయి మా కెదురుగా వచ్చి కూర్చుంది. తన పేరు 'కల్యాణి' ... ఫైనల్ యియర్ మెడికోనంది నిన్న బహుమతి వచ్చిన నా పెయింటింగ్ బాగుందిట. తనకు నచ్చిందట... నా కిష్టమయితేనే నా పెయింటింగ్ తనకివ్వాలట... తనూ పెయింటరేనట. బట్ వాటర్ కలర్స్‌లో 'ఆర్ట్' వుండదట తనకు నచ్చవుట.

నాకు చెమటలు పట్టేసింది మొదట... అమ్మాయిలతో మాట్లాడటం, అందులోనూ ముఖాముఖిగ, మన కలవాటు లేదుగా ... రెడ్డి ఫూల్ అమ్మాయిలను చూస్తే పరిసరాలు మరచిపోతాడు నీకు తెలుసుగా. 'తప్పకుండా యిస్తాడు. వాడేం చేసుకుంటాడు. ఇట్స్ ఎ ప్లెజర్' అన్నాడు పైగా అదే పాతపాట 'మన పరిచయాన్ని, 'టీ'లో సెలబ్రేట్ చేసుకుందాం. క్యాంటీనుకు వస్తారా' అన్నాడు. మొహమాట మన్నా లేక ఆ అమ్మాయి 'సరే పద మంది.'

ఆ అమ్మాయి 'వస' పిట్టలా వుంది. తమ 'కాలేజీ' కబుర్లు చెప్పింది. నా 'వర్క్' గురించి అడిగింది చెప్పాను రెడ్డి నా గురించి యేదేదో చెప్పాడు. నేను నీ గురించి 'మన స్నేహం' చెప్పాను. రెడ్డి అన్నాడు. 'రాజు దట్ హోప్‌లెస్ ఫెలో' 'మార్క్సిజమ్' బోధిస్తాడు. జాగ్రత్త సుమండి.' తను నవ్వేసింది. నవ్వితే 'షి రియల్లీ లుక్స్ చార్మింగ్ యునో.'

పి. యస్. 'రీసెర్చి వర్క్' లో రోజు రోజుకూ యిప్పటివరకూ నిగూఢమైన సత్యాలను వెలుపలికి తీస్తున్నాను. వీటి అంతు తెలియలేదు ఇప్పుడర్థం అవుతోంది. న్యూటన్ తను 'గవ్వలు' మాత్రమూ ఏరుకుంటున్నానని యెందుకన్నాడో... పేపర్లో పడ్డ నా 'సమసమాజంలో నవ దృక్పథాలు' ఆర్టికల్

చదివాను. ఏంతవరకూ ఆచరణయోగ్యం తెలియలేదు!

సు(బమణ్యం...

డియర్ రాజు,

గత పద్దెనిమిది నెలలుగా, నావుత్తరాల నిండా '(పేమ' తాలూకు 'స్వీట్ నథింగ్స్' 'టెండర్ మెలోడీస్' తప్ప 'రీసెర్చి' ఎంత వరకు వచ్చిందని (వాయలేదని 'ఆ(శుత' చూపావు. 'థాంక్స్' 'వర్క్' సహానికిస్పైగా అయినట్టే.

మీ 'స్నేహం' నాలో కొత్త 'ఆశలు' చిగుర్చాయి. 'కల్యాణి' రాక, నేను యిప్పుడు జీవితాన్ని (పేమిస్తున్నాను.

కల్యాణి వో 'మ్యాజికల్ స్పెల్.' నా ఆలోచనలనంతా కళ్యాణిలో నింపాను. షి యీజ్ ది వెరీ సోర్స్ ఆఫ్ యిన్స్పిరేషన్ ఫర్ మి. 'కలగిపోతున్న ఒంటరి వెన్నెల చలిరా తుల నిరీక్షణ, పలచిన వసంతం వసంతాలు... సిగ్గు దొంతరలో గు లా బి మొగ్గలు, తొలకరి చినుకు తెచ్చే ఆహ్లాదాలు పకుల మోహన రాగాలు, చల్లటి సాయం (తాలు... ఎన్నో అస్తమయాలను యిదిగా దాచుకున్న పడమటి కొండలు... వీటి తగు పాళ్ల సుందర రంగవల్లే 'కళ్యాణి హృదయం'

డిపార్టుమెంటు గొడవలలో విసుగ్గా వున్నపుడు 'కళ్యాణి' నన్ను చూసి నవ్వుతుంది ఆ మధురిమల జల్లులో అన్నీమరచిపోతాను పరవశుడనవుతాను. గతం సమ్మెట దెబ్బలై (కుంగదీస్తున్నప్పుడు 'కళ్యాణి' యింతలేసి కాటుక కన్నులు దయ, ఆప్యాయత. నింపు కుని నాకు వోదార్పునిస్తాయి. నాలో చిలిపి వూహలు రేగినపుడు చక్కటి నాసికపై మృదువైన చేయి వుంచి మందలింపుగా చూస్తుంది కళ్యాణి. నేను నవ్వేస్తాను.

వీటన్నిటికీ రెడ్డి (పత్యక్ష సాక్షి. మనసు విప్పి నీకుగాక, మరెవరికి (వాసుకోను. నువ్వు (పేమించడం మొదలెట్టు. (పేమంటే తెలిసొస్తుంది.

పి. యస్. 'భగవద్గీత' పై నీ అభి(పాయాలు వన్‌సైడెడ్ . (పెజుడైస్‌తో (వాసినవి.


నీ

సు(బమణ్యం.

డియర్ రాజు,

మొన్న 'కళ్యాణి' నాన్నగారిని కలిసి మా 'పెళ్లి' విషయం కదిపాను. తన కిష్టం






లేదని నిష్కర్షగా చెప్పాడు. పైగా నన్ను చాల అసహ్యంగా మాట్లాడాడు. కష్టం వేసింది.

నిన్న ప్రొఫెసర్‌గారు చీవాట్లుపెట్టారు ఆయనకేదో 'పేపరు వర్కు' చేయాలట. నా 'వర్క్'తోనే సతమత మవుతున్నానని ఆయనకు తెలుసు. 'ఛ... ఏమిటీ బ్రతుకు' అనిపించింది.

ఈరోజు 'మావయ్య' వుత్తరంవచ్చింది నేను కృతఘ్నుడనట... మా 'అమ్మ' మరణానికి నేనే కారణమట. మానుతున్న గాయాన్ని కెలికినట్లయింది. నేను అందరకూ వున్నాను. నాకే యెవరూ లేదనిపించింది. ఒకప్పటి నా 'స్థితి'ని మఱచి అందని వాటికి 'అఱ్ఱులు' చాస్తున్నానని పిస్తోంది.

కళ్యాణి కనుపించడంలేదు. 'రెడ్డి' రావటంలేదు. నువ్వు దూరంగా వున్నావు. విధి ఒక విషసర్పం. దాని పడగ క్రింద నీడలాటిది నా జీవితం. వేసారిన నా జీవితం జీవన్మృత్యు తీరాలలో ఎటు పోవాలో తెలియక తుఫానులో చిక్కుకున్న నావ. ఎటు అస్తమించాలో మరచిన సూర్యుడు, ఎటువైపో ప్రార్థనగా చూస్తున్న తూరుపు దిక్కు. అది–రాలిన ఉషస్సు కోసం తపస్సు చేస్తున్న ఋషి. నా వారనుకున్న నా స్నేహితులు నన్ను మరచారు. అవును లే సమాధులను యెవరు గుర్తుంచుకుంటారు?... చూసినా చూడకపోయినా ఏమంటాయి కనుక...కనుపించని కన్నులలో కన్నీళ్లు నింపుకుంటాయి తప్ప. 'లోకం' మీద కసితో ముళ్ల పొదలుగా, పిచ్చిచెట్లుగా మారిపోతాయి తప్ప...

ఒక్కమారు నువ్వు రావాలి. నీ అవసరం యెంతైనా వుంది. రెడ్డికి వుత్తరం వ్రాసాను. నీ కోసం చాతక పక్షిలా యెదురు చూస్తూ.

సుబ్రమణ్యం.

చెప్పడం ఆపాడు అతను. టెన్షన్ మొదలైంది నాలో. 'సుబ్రమణ్యం–కళ్యాణి' పెళ్లి అయిందా?...ఎంత అణచుకుందామన్నా, అడగకుండా వుండలేకపోయాను.

రాజు–రెడ్డి వచ్చారు. కళ్యాణి తల్లిదండ్రులను వాళ్ల పెళ్లికి ఒప్పించేందుకు శాయశక్తులా ప్రయత్నించారు కుదరలేదు.

# అర్థంగాని సంగతి

ఓ రోజు, రాజు రెడ్డి సారథ్యంలో పదిమంది స్నేహితుల సమక్షంలో 'కళ్యాణి, సుబ్రమణ్యం'ల పెళ్లి సింపుల్ జరిగింది. ఇరువైపులా బంధువర్గం వాళ్లతో తెగ తెంపులు చేసుకుంది.

'పోతేపోనీ... వాళ్ల పెళ్లి జరిగింది ... హమ్మయ్య' అనుకున్నాను. తరువాత...

'మళ్లీ మనం సుబ్రమణ్యం వుత్తరాలు రెఫర్ చేసుకోవాలి'... అన్నాడతను.

డియర్ రాజా.

'కంపెనీ' మార్చానన్నావు, 'రోలింగ్ స్టోన్ గాదర్స్ నథింగ్ బట్ డెట్స్' అనే వాడివి. నీకు వర్తించదా?... పాపకు నువ్వు పంపిన ఫ్రాకులు చాల బావున్నాయి. కాని నీ పేరు సెలక్షన్ 'జోయాలత' మా కెవ్వరికీ నచ్చలేదు. రెడ్డి కేకలేసాడు కూడా. మొన్న ఒక రోజంతా మంచి పేరు కోసం తంటాలు పడ్డాం. చివరకు రెడ్డి సెలక్షన్ 'హిమబిందు' నాకు, కళ్యాణికి నచ్చింది.

'పెళ్లి' తరువాత నువ్విటు రాలేదు. మా 'హిమబిందు'ను చూట్టానికి తీరిక చేసుకునిరా. 'హిమబిందు' గూర్చి కొద్ది మాటలు యిక్కడ పొందు పరుస్తున్నాను. కష్టాలలో వున్నప్పుడు తప్ప ప్రత్యక్షం కావా నువ్వు?

బయట 'నిండు వెన్నెల' వెండి జిలుగులను ఒంటికి పులుముకుని విరగబడుతున్న ప్రకృతిలా, నన్ను చూసి మా 'బిందు' పైకురుకుతుంది. పురి విప్పిన మల్లెలు సగర్వంగా తమ గుబాళింపులను మిగతా చెట్లకు పేరంటం పెడుతున్నట్లు, మా పాప చుట్టుప్రక్కల వాళ్లకు పంచిపెట్టే చిన్నతనం సరదా చేష్టలు చూడవలసిందే కాని, చెప్పనలవికాదు. 'హిమబిందుకు' కోపంవస్తే యేడుస్తుంది సుమా! కాస్త చిరాగ్గానే వుంటుంది. అలా వుంది. యీ కప్పలు. కీచురాళ్లు చేసే సంబరాల హడావుడి. 'బిందు' నిదురిస్తుంటే, లేత సున్నితమైన పెదిమల చివర చిగురుకు నిలచిపోయిన 'చిఱునవ్వులా' వుంది నాకిటికీ ప్రక్కని దిరిశెనల మెత్తటి మత్తు పరిమళాలు.

ఇక నీకు సంబంధించిన వార్త. రీసెర్చి చివరి దశలో వున్నాను. ఇంకొక్క ఆఱు నెలలు. కళ్యాణి నాకెంతో సాయంగావుంది. కళ్యాణి దేవత. 'ఇప్పుడు నా కిద్దరు పిల్లలు' అని రెడ్డితో అంటుంది. ఎటొచ్చీ తనే ఖాళీగా వుంది. అఫ్‌కోర్స్... ఇక్కడి వాళ్లకు ఫీజు తీసుకోని 'డాక్టరమ్మ' అయింది.

ఇంతకూ నువ్వు పెళ్లి చేసుకోవేమిటి. వాడినడిగితే 'చేసుకుంటాలే' అంటాడు. నువ్వు 'సైగల్' 'సోజా రాజకుమారి' పాడుకొనే 'ఘంటసాల' బహు దూరపు బాటసారి'గనే మిగిలిపోతావా?

సుబ్రమణ్యం.

డియర్ రాజు,

'రీసెర్చి' పూర్తయింది. చెప్పలేనంత 'హాయిగా' వుంది. చిన్నప్పుడు లెక్కలలో వంద మార్కులు తెచ్చుకున్నంత తృప్తిగా వుంది. అయిదు సంవత్సరాల కృషి. రాత్రింబవళ్ల శ్రమ... సంవత్సరాలుగా అగాధమైన నాలెడ్జిని మథించాలన్న తృష్ణ... చాలా


## కేబేజి ఆకుతో పకోడిలు

కావలసిన వస్తువులు : పావుకిలో శనగ పిండి, 150 గ్రా. లేత కేబేజి ఆకు, పచ్చి మిర్చి 10 గ్రా. ఉల్లిపాయలు 20 గ్రా. అల్లం చిన్నపెచ్చు. నూనెగాని, డాల్డాగానీ పావుకిలో, తగినంత ఉప్పు.

తయారుచేసు విధానము : ముందుగా కేబేజి ఆకును సన్నగా తరిగి అట్టేపెట్టుకోవాలి. పచ్చిమిర్చి, అల్లం, ఉల్లిపాయలు సన్నగా తరిగి వేరే పెట్టుకోవాలి. ఆ తర్వాత పిండిని బేసిన్‌లో వేసి కేబేజి తరుగు, పచ్చిమిర్చి ఉల్లి అల్లం మిశ్రమాన్ని పిండిలోవేసి ఉప్పు చిటికెడు అప్పడాలకారం వేసి కొద్దిగ నీళ్లు చిలకరించి పలుచగా కాక గట్టిగ కాక కలుపుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి డాల్డాని పోసి బాగా కాగిన తరువాత మామూలుగా పకోడీలు వేసినట్లే వేసుకోవాలి. దోరగా వేగిన తరువాత పళ్లెంలోకి తీసుకోవాలి. ఇవి వేడిగా ఉన్నప్పుడు తింటె చాల రుచిగా ఉంటాయి. పైన చెప్పిన కొలతల కంటే కారం కావలసినవారు ఇష్టమైనంత వేసుకోవచ్చు.

— సి. హెచ్. అనూరాధ.

మేము జీప్ పార్టులకు
రాజు అని ప్రజలు అంటారు



ఆర్.కె. ఆటో కార్పొరేషన్
7-A. ఉడ్సు రోడ్, మద్రాసు-2.
గ్రాము: విల్లీస్‌కింగ్, ఫోన్: 88451.

నెలకు రు. 600 సంపాదించండి
ఎలెక్ట్రిక్ గైడు రు. 10, ఫొటోగ్రఫీ రు. 5, టైలరింగు మరియు కట్టింగు రు. 6, మెడికల్ సెక్సుగైడు 88 బొమ్మలతో రు. 8, వివాహ జీవితం 100 బొమ్మలతో రు. 6, ట్రాన్సిస్టర్ రేడియో గైడు రు. 5, డ్రాయింగ్ & పెయింటింగు రు. 8, 350 ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8, 350 జపానీస్ ఇండస్ట్రియల్ గైడు రు. 15, అడ్వాన్సుగా ఒక్కొక్కటి పోస్టేజి రు. 1—50.
GUPTA BOOK CENTRE
Tamolipara, Aligarh-39.

REGD.
వాడండి ముఖ్యంగా అలస్యమైన
క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన,
లేక ఆగిపోయినబహిష్టకు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs. SEENU & Co., MADRAS-21

SCIENCE has Solved the PROBLEMS
STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి. మీరు పిన్నవారైవట్లే మీకు అనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాల తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లవెంట్రుకలను శాశ్వతంగా నల్లని జుట్టుగా చేస్తుంది ఒక బుడ్డి 1కి 8/ only by M. O Advance 3 బుడ్లు Rs. 12/- by Money order Advance.
M/s. UNITED COMMERCIAL COY
Beat No. 32, Ambala Cantt. 133001(N.I)
Correspond in English (AMW/3/78)

కాలంగా మేధస్సులో 'కిరణంలా' వుండిన జిగిబిగిని తీర్చిదిద్దాను. ప్రాక్టికల్ డాటాతో పాటు థీసిస్ రెడీ అయింది. ఒకళ్ళిద్దరు లెక్చరర్స్‌కు చూపాను మెచ్చుకున్నారు. 'మాన్యు మెంటల్ థీసిస్' అవుతుందన్నారు యూనివర్సిటీకి గర్వకారణ మన్నారు. 'ఫారన్ ఛాన్స్' తప్పదన్నారు. ఈ రెండు రోజులుగా నేనూ అటువంటి పగటికలలు కన్నాను.

రేపే యీ 'ప్రూఫ్ థీసిస్' ప్రొఫెసర్ గారికిస్తున్నాను. ఆయన చదివి, సవరణలు చేసి, వో. కే. చేస్తే తుదిమెరుగులు దిద్ది 'సబ్‌మిట్' చెయ్యడమే. 'డాక్టరేట్' వస్తే నేను సెటిల్ అయినట్లే... అప్పుడు నేనేం చేస్తానో తెలుసా?... నా జీవితంలోని తమస్సును పారద్రోలి నన్ను నిరంతరమూ అంటిపెట్టుకుని ఉత్తేజితున్ని చేసిన 'స్నేహం, ఋణం తీర్చుకుంటాను.

చివరిగా ఒక మాట. నువ్వు యెన్నో వుత్తరాలు వ్రాశావు. ఇంకెన్నో ప్రశ్నలు వేశావు. అర్థంకాని యీ ప్రకృతి అనంతమైన 'మిస్టరీ'లకు భాష్యం చెప్పమన్నావు మనస్తత్వ శాస్త్రంలో పరిశోధన చేస్తున్న నన్ను, మన సంఘంలోని 'పెడత్రోవలకు' పరిష్కార మార్గాలు చెప్పమన్నావు. నీతో నేను కొన్ని విషయాలలో యేకీభవిస్తాను. సైన్స్ అండ్ టెక్నాలజీ మనం వూహించలేనంతగా 'ముందడుగు' వేసింది. మన దైనందిన జీవితాలు, మనకు తెలియని మార్గాలలో నడుస్తున్నాయి 'కంప్యూటర్ ఏజ్' 'లాజర్ ఏజ్' అంటాము. కాని మనది వెర్రితలలు వేస్తున్న నాగరికత. అశాంతి, అసహనం, పైశాచిక నృత్యాలు చేస్తున్నాయి. 'సంకుచితత్వం' 'హిపోక్రసీ' మన సంస్కృతి, సంస్కారాలై కూర్చున్నాయి. చరిత్ర శిథిలాలు చెప్పే గుండె గాయాల కథలు మన తలకెక్కవు.

అయినా పై వన్నిటికీ నువ్వు చెప్పినవి మాత్రం పరిష్కారాలు కావు మనిషిని మనిషిగా చూడటమన్నది. కులానికి,మతానికి రంగుకు సిద్ధాంతపరమైన సమస్య. పూర్తి కాదు. ఎదుటివాడి కేరింతలనే కాదు, కన్నీటిగాథలను కూడ పంచుకోవాలన్న 'దృక్పథం' మనలోరావాలి. చెట్టు విట్టాట్టిందట. తన బ్రతుకు మోడైనందుకు కాదు. ఆఖరుకు ... ఒక్కబొట్టుసారికైనా

# అర్థంగాని సంగతి

నీడనివ్వలేనందుకుట' ఆ రియలైజేషన్ మనలో మొదలవాలి. అందుకు మనం కాస్త ఓపెన్ మైండెడ్' అయితే చాలు. ఆరోజుల్ని మనమైనా ముందుతరానికందియ్యాలి.

అయినా 'ప్రపంచం' నువ్వనుకున్నంత చెడ్డదేంకాదు. నీమెదడు మసకవారింది. కళ్ళెట్టుకు చూడు. 'ఎందరో మంచివారు' అగుపిస్తారు.

సుబ్రమణ్యం...

'సిగరెట్ ఒకటి యిస్తారా ?' అడిగాడు అతను...

నేనేం మాట్లాడలేదు ... ఆలోచిస్తున్నాను, సుబ్రమణ్యం వుత్తరం ఆఖరిభాగం గూర్చి.

'మిమ్మల్నే...'సిగరెట్',ఒకటి ఇవ్వండీ.' మళ్ళీ అడిగాడు.

ఈ లోకంలో పడ్డాను. అతనికొక 'సిగరెట్' యిచ్చి, నేనొకటి వెలిగించాను ... సుబ్రమణ్యం, కళ్యాణి, హిమబిందు, యిప్పుడు 'ఫారిన్'లో ఉన్నారా?? ఎంతో ఎక్స్‌పెక్టెడ్‌గా అడిగాను.

'ఇప్పుడిక 'రెడ్డి' డైరీలు తెఱవాలి మనం' అంటూ మొదలెట్టాడు...

రెడ్డి చివరిసారి తన డైరీలో వ్రాసుకున్నది.'

'ఏప్రిల్ ఫూల్...క్లాసునోట్సులకన్నా శ్రద్ధగా వ్రాస్తావు డైరీలు అర్ధరాత్రిదాకా' అనేవాడు సుబ్రమణ్యం. నవ్వేసిచెప్పేవాడిని. 'మన స్నేహాన్ని కావ్యంగా చిత్రీకరిస్తున్నాను. ఇది విన్న, లేక చదివినముందు తరంవారు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లి తరిస్తారు:.చివరకు 'సుబ్రమణ్యం' జీవితాన్ని ట్రాజెడీగా, కన్నీళ్ళతో 'రికార్డు' చేయవలసివస్తుందనుకోలేదు.

'థిసిస్' ప్రొఫెసర్‌కు కరెక్షన్‌కు యిచ్చానన్నాడు సుబ్రమణ్యం. సంతోషించాను. అతనికష్టాలు గట్టెక్కాయని అనుకున్నాను. ఇది జరిగిన మూడువారాల తఱువాత అనుకుంటాను.

తలుపు తెఱచిన కళ్యాణి 'భర్త' అవతారాన్ని చూసి నిర్ఘాంతపోయింది. 'భర్త' పిచ్చివాడులావున్నాడు. నుదిటిపైన చెయ్యివేస్తే కాలిపోతోంది. మాఱుమాటాడక వెళ్ళి పడుకున్నాడు.

కళ్యాణికి భయంవేసింది. ఎప్పుడూ అలా జరగలేదు.

'ఏమండీ...ఎవరితోనన్నా గొడవపడ్డారా' సముదాయింపుగా అడిగింది. ఒక్కమాటు ఏడ్చాడు సుబ్రమణ్యం. కళ్యాణి బిత్తర పోయింది. బిగ్గఱగా ఏడ్చాడు సుబ్రమణ్యం కళ్యాణి గుండెలలో తలదాచుకుని, తన గుండెలు పగిలేలాఏడ్చాడు. మరీ, మరీ, వెక్కివెక్కి ఏడ్చాడు-ఆరాత్రంతా అలా ఏడుస్తూనే వున్నాడు...

ఉదయం సుబ్రమణ్యం, 'జ్వరం' తీవ్రం అయింది. "ఎందుకిలా జరిగింది. దేవుడా... యింక నాగతేమిటి" ... యింకా యేమి టేమిటో అర్థంకాని కలవరింతలు.

'కళ్యాణి' బెంబేలెత్తి నాకు, రాజుకు టెలిగ్రాము లిచ్చింది. నేను వెంటనే వెళ్లాను. రాజు మరునటిరోజు వచ్చాడు ఈ లోపల. ఆ తరువాత డాక్టర్లు వచ్చారు. స్పెషలిస్ట్లు వచ్చారు. ఏమేమో ట్రీట్ మెంట్లు యిచ్చారు. చివరకు 'మెంటల్ షాక్' క్రింద తేల్చారు. మళ్లీ సుబ్రమణ్యం యెవరితోనూ మాట్లాడలేదు.

నేను అక్కడే వుండిపోయాను. 'కళ్యాణిని' చూస్తే కడుపు తరుక్కు పోయేది నాకు. లోపల యెన్ని తుఫాను బీభత్సవాలు చెలరేగినా పైకి యెంతో నిబ్బరంగా కనుపించేది. పైగా నాకు 'ధైర్యం' చెప్పేది. అహర్నిశలూ అతన్నే కనిపెట్టి వుండేది. రాజు లీవు దొరికినప్పు డల్లా వచ్చేవాడు. ఇద్దరం సుబ్రమణ్యంని దక్కించు కుందుకు ఎంతో 'డబ్బు' ఖర్చు పెట్టాము. నాన్న విసుక్కునేవాడు, 'ఎందుకురా... డబ్బు దండుగ, అనామకుడు, ఎట్లాగూ పోయేవాడు.' ఆయన్ని యేమనాలో తెలీదు. ఆయనకెలా చెబితే అర్థం అవుతుంది. 'ఈ మనుష్యులంతా గంజాయి మొక్కలయితే, సుబ్రమణ్యం అందులో తులసీ దళమని; 'మానవత్వంలో, మంచి తనంలో నమ్మకం చావకూడ దనుకుంటే, సుబ్రమణ్యం బ్రతకాలి, కలకాలం వుండాలి' అని ఆయనకెట్లా తెలుస్తుంది.

మూడునెలలు దుర్భరంగా గడచాయి. హఠాత్తుగా సెప్టెంబరు పది, శనివారం తెల్లవారుఝామున, సుబ్రమణ్యం నన్ను, కళ్యాణిని చూస్తూ చెప్పాలనుకున్నది చెప్ప లేక, కంటనీరు పెట్టుకుంటూ చచ్చి పోయాడు. అప్పటి వాడి 'చూపు'లో 'దైన్యం, భవిష్యత్‌ను నాకు కార్చిచ్చుగా అంపవు కోతగా మిగిల్చింది. చివరి చూపు దక్కడం నా అదృష్టమా, దక్కకుండా వుండటం రాజు అదృష్టమా మాకు తెలీదు. చెయ్యవలసిన చివరి విధులు 'రాజే' వచ్చి చేసాడు.

'సుబ్రమణ్యం' పోయినరోజున 'యూని వర్సిటీ' సెలవిచ్చారు. వాడిపై సానుభూతి చూపారు. 'జీనియస్... ఆదర్శ విద్యార్థి... స్పాట్‌లెస్ కారీర్' అన్నారు. బ్రతికుంటే ఎన్ని వున్నత స్థానాలు దాటేవాడో, ఎన్ని గౌరవాలు పొందేవాడో అన్నారు.

ఒక్క విషయం అర్థం కాలేదు నాకు. అగమ్యగోచరంగా వుంది క్యాంటీనులలో లైబ్రరీలో, హాస్టల్స్‌లో, థియేటర్లలో, ప్లే గ్రౌండ్స్‌లో పసరిక పాములా ప్రాకిన వార్త. స్టూడెంట్స్ గుసగుసలు. సుబ్రమణ్యం చావుకు నిజమైన కారణం. వాళ్ళ ప్రొఫెసర్ సుబ్రమణ్యం థీసిస్ తీసుకుని అసలు యివ్వ లేదు పొమ్మన్నాట్ట. ఇంతకుముందు యిద్ద రికి యిలాగే చేసాట్ట... అదే సుబ్రమణ్యం 'మెంటల్ షాకుకు' దారి తీసిందనుకున్నారు. ఈ సివిలైజేషన్ అంటే జుగుప్స వేస్తోంది నాకు. ఎటైనా పారిపోతే బావుంటుందని పించింది. నిజా నిజాలు యేమైనా సుబ్రమణ్యం లేడిప్పుడు...

**త్వరలో**

**ఇలా ఎందుకు జరిగింది!**

**సీరియల్**

'కళ్యాణి' పెద్ద సమస్య అయింది. తనకై యెవరితో మాట్లాడదు. ఏమీ తినదు. త్రాగదు, పాపను పట్టించుకోదు. 'సుబ్రమణ్యం' మరణం ఆమెను దహించే సింది. ఏమి అఘాయిత్యం చేస్తుందోనని ఎంతో జాగ్రత్తగా చూసుకున్నాము. లాభం లేకపోయింది. ఎలా తెచ్చుకుందో యేమో... నిద్ర మాత్రలు మింగి ప్రాణాలు తీసుకుంది...

ఆ దంపతుల జీవితాలలా ముగిసాయి. వాళ్లు యెక్కడపుట్టారో, యెలా పెరిగారో, మా మనస్సుల్ని దోచుకుని చెప్ప కుండా యెందుకో అదృశ్యమయ్యారు. కారకులెవరైన దౌర్భాగ్యం మాత్రం మాది 'వాళ్లు' నాపట్ల చూపిన 'ఆత్మీయతను' యెలాచెప్పాలి, యెలామఱువాలి. గుండె బ్రద్దలవుతుంటె, వాళ్ల 'సమాధుల' ముందు కూర్చుని పగిలిన కన్నీటిబిందువు లలో వాళ్ల ప్రతిబింబాలను వెదకడంతప్ప నాకేం మిగిల్చారు వాళ్లు.

నాకు నాడైరీలు, రాజుకు సుబ్రమణ్యం వుత్తరాలు, మా యిద్దరకూ 'హిమబిందు' మిగిలింది. పాపను నేను పెంచుకోవాలను కున్నాను...ఇంట్లో అడ్డంకులు...పాప రాజు దగ్గఱ పెరుగుతోంది. 'హిమబిందు'ను వాళ్ళనాన్న ఆశయంతో పెంచాలి. అదే మా యిద్దరికోరిక, నిశ్చయం అసలు ఉత్త రాలే వ్రాయడం అలవాటులేని నేను ఇప్పుడు 'రాజు'కు వుత్తరాలు వ్రాస్తున్నాను రెగ్యు లర్‌గా 'బిందు' కారణంగా...

రేపు నాకు పెళ్లంటూ అయితే, పెద్ద లయిన నా పిల్లలు, యీ 'డైరీలు' చదివి 'నాన్నా ... 'సుబ్రమణ్యంలాంటి మనిషిని యెలా పోగొట్టుకున్నారు ... ఏం చేసారు మీరు?' అని నన్ను ప్రశ్నిస్తే యేం సమా ధానం చెప్పాలో .........

ఆపిన అతనికంఠంలో భరింపరాని విషాదం... నా కన్నులు చెమ్మగిల్లాయి ... ఎవరం మాట్లాడలేదు...

'అతను' లేచాడు వెళ్ళటానికన్నట్లు,

"ఆగండి......మీరు ఒక్క విషయం స్పష్టం చెయ్యలేదు. అదే 'సుబ్రమణ్యం' చావుకు దారితీసిన దుస్సంఘటన ... అతని 'థీసిస్'ను వాళ్ళ ప్రొఫెసర్ కాజేయడం లోని వాస్తవికత..."

"అది. మిస్సింగ్ లింక్. చెప్పేందుకు ఒకడులేడు. మఱొకడు చెప్పడు. మూడవ వాడు దేవుడు, పలుకడు...అన్నట్లు చెప్పడం మఱచాను. మనం కూర్చున్నచోటే ... యిక్కడే మొట్టమొదట సుబ్రమణ్యం ... కళ్యాణి కలుసుకుంది ... అవిగో పారిజా తాలు ..."

అని బిక్కమొగంవేసుకు, దిక్కులు చూస్తున్న నన్నొదలి వెళ్ళిపోయాడు